


# గోల్‌మాల్

" సార్ ! మిమ్మల్ని అయ్యగారు స్టేషన్‌కు రమ్మంటున్నారు" సీరియస్‌గా పనిచేసుకుంటున్న సుబ్బారావు ముందు నిలబడ్డ కానిస్టేబులు కనకారావు చెప్పాడు.

" ఎందుకు?" చిరాగ్గా అడిగాడు సుబ్బారావు.

" మీ కేసు విషయం మాట్లాడాలిట" -

" రేపు వస్తాలే "

" కాదు - అర్జెంటుట - తమర్ని ఇప్పుడు ఉన్న ఫళంగా తోలుకురమ్మన్నారు" కానిస్టేబులు చెప్పాడు.

" చూడు కనకారావు - నాకు చాలా అర్జెంటు పని వుంది. ఆఫీసులో ఇన్‌స్పెక్షన్ జరుగుతున్నది. ఇప్పుడు కుదరదని చెప్పు" సుబ్బారావు మొహం చిట్లించి చెప్పాడు.

" మీ ఇష్టం - మా దొరకు కోపం వస్తుంది".

" రానియ్యవయ్యా ! ఇక్కడ నాకు చచ్చేదానికి కూడ తీరిక లేనంత పని వుంది" అని విసుక్కున్నాడు.

కనకారావు ఓ వంకర చూపు చూసి నిష్క్రమించాడు.

ఓ పదిహేను నిమిషాలు గడిచిందో లేదో - సుబ్బారావుకు మేనేజరు నుండి కబురు వచ్చింది.

" సుబ్బారావు ! నీకోసం యస్సై లైన్లో వున్నాడు" చెప్పాడు.

" హలో - సుబ్బారావును మాట్లాడుతున్నా - ఎవరు?"

" ఏరా ! కళ్ళు నెత్తిమీద కొచ్చాయా? రానన్నావుట ! ఇక్కడ మేం గాజులు తొడుక్కుని కూర్చున్నామా? అవసరం నీదా మాదా? అస్సలు నీ ఇంట్లో దొంగతనం జరిగిందా? మా యింట్లో జరిగిందా? అంతకాడికి కంప్లయింటు ఎందుకిచ్చావు?"

సుబ్బారావుకు చెమటలు పట్టాయి. అతను మర్యాదస్తుల కుటుంబంలో పుట్టి పెరిగాడు. అందరినీ సారు అని - ఏమండీ అని గౌరవించడమే తెల్సు. కనీసం స్నేహితుడినైనా నువ్వని - ఒరే అని పిలవడానికి భయపడతాడు. ఆ మాటల్లోని తీవ్రతకు - పదజాలానికి చాలా బాధపడ్డాడు.

" అది కాదు సార్ ! ఇక్కడ ఇన్స్పెక్షన్ జరుగుతున్నది– రేపొద్దున్నే వస్తాను" భయపడుతూ చెప్పాడు.

" అంటే ఏంటిరా నీ ఉద్దేశ్యం – మేమంతా పనిలేని వాళ్ళం – నువ్వొక్కడివే పెద్ద పనిచేసే మొగాడివా? రేపటిదాకా నీకోసం కళ్లల్లో ఒత్తులేసుకుని కూర్చోవాలా? ఒరేయ్ ! మాతో పెట్టుకోమాకు. తిక్కరేగిందంటే ఎన్కౌంటరు చేసేస్తా!"

" అంత మాటెందుకు లేండి సార్ – ఇప్పుడే వస్తాను".

అవతల ఫోన్ పెట్టేసిన శబ్దమయింది.

" సార్ ! కొంచెం పోలీసు స్టేషనుకు పోయి రావాలి సార్ !" చెప్పాడు మేనేజరును చూస్తూ.

" చూడు సుబ్బారావు! ఇన్నిసార్లు నీకు పర్మిషన్ యివ్వడం కుదరదు– అవసరమనుకుంటే లీవు పెట్టిపో !" మేనేజరు కోపంగా అన్నాడు.

" అది కాదు సార్ ! ఆఫీసులో వర్కు చాలా వుంది – లీవు పెడితే అది ఆగిపోతుంది" సుబ్బారావు చెప్పాడు.

" అరే ! లీవు పెట్టమన్నా గాని వర్కు చేయవద్దని చెప్పానా? లీవు పెట్టి అక్కడికి పోయిరా. వచ్చి రాత్రల్లా కూర్చుని నీ పని నువ్వు పూర్తి చెయ్యి" మేనేజరు చెప్పాడు.

" అంత దానికి లీవు ఎందుకు పెట్టాలి సార్!"

" డిసిప్లిన్ అయ్యా డిసిప్లిన్ ! అసలే ఇన్స్పెక్షన్ జరుగుతున్నది – బ్యాంకుకు మాట రాకూడదు. నేను గాబట్టి ఈ మాత్రం కన్సెషన్ యిచ్చాను" నవ్వాడు మేనేజరు.

" అలాగే లేండి సార్ !" గత్యంతరం లేక లీవు లెటరు రాసి బయటపడి స్టేషనుకు చేరుకున్నాడు సుబ్బారావు.

యస్సై ఫణిభూషణం టేబుల్ మీద బూటు కాళ్ళు పెట్టుకుని లాఠీ తిప్పుతూ వున్నాడు. ఇతడ్ని చూసి కనీసం కూర్చోమని కూడా చెప్పలేదు.

" ఏదో ఇన్స్పెక్షన్ అన్నావు? అప్పుడే వచ్చావేంటి?"

" తమరు పిల్చారుగా – చెప్పండి – ఎందుకు పిల్చారు?"

" ష్ ! ఏమిటా తొందర! రైలు కెళ్లాలా?"

" కాదండి – కాస్త పని వుంది..."

" అదే నాకు మండేది – అంటే మాకు పనిలేదనా? ఇది పని కాదనా? డ్యూటీలో వున్న గవర్నమెంటు సర్వెంటును అవమానిస్తే ఏ సెక్షన్ కింద కేసు పెట్టచ్చో చెప్పు కనకారావు?"

" అయ్యా తమరికి తెలియంది ఏముంది – ముందు మూసేద్దాం – ఆపైన తీరిగ్గా

క్రిమినల్ కోడు చూద్దాం-" కనకారావు సలహా యిచ్చాడు.

" క్షమించండి ! ఇంతకీ మీకు నేనేం సేవ చేయగలను?" సుబ్బారావు భయపడ్డాడు.

" ఆ సెల్‌లో కొందర్ని వేశాం - వాళ్లను నువ్వు గుర్తుపట్టగలవా?" అంటూ ఓ సెల్ వంక చూపించాడు.

సుబ్బారావు ఆ జైలు దగ్గరకు పోయి లోపలికి చూశాడు. ఇద్దర్ని బాగా తన్నినట్లున్నారు. మూలుగుతూ పడున్నారు. కడుపులో దేవినట్లయింది.

" చూడలేదు సార్ !" చెప్పాడు.

. " సరే ! ఈ నగలు గుర్తుపట్టగలవా?" ఓ మూట విప్పుతూ అడిగాడు యస్సై ఫణిభూషణం.

సుబ్బారావు ఆ నగలను పరిశీలించాడు - పాతనగలు లాగా వున్నాయి- తన భార్య నెక్లెసును పోలిన ఒక నెక్లెసు వుంది. గాజులు మటుకు వేరేగా వున్నాయి.

" నెక్లెసు అదే మోడల్ గాని - గాజులు అవి కావు సార్ !" చెప్పాడు.

" అంటే నెక్లెసు నీదేనా?"

" అబ్బే ! అలా వుంది!"

" అబ్బ ! నీదే అనుకోవయ్యా ! ఈ కేసు పెండింగు పడి చాలాకాలమైంది. మాకు పైనుంచి చచ్చే ఫోన్లు వస్తున్నాయి ఇంకా క్లోజు చెయ్యలేదేమని..."

" సారీ సార్! నాది కాని దాన్ని నాదని చెప్పడం భావ్యం కాదు."

" ఒరే కనకారావు - అయ్యగార్కి ట్రీట్‌మెంట్ ఇవ్వరా?" ఫణిభూషణం అన్నాడు.

కనకారావు లాఠీతో వెన్నుమీద ఒక్కటిచ్చాడు "సార్ నన్నెందుకు కొడతారు!?" ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావు కన్నీరు ఆపుకుంటూ.

" దొంగ కంప్లయింటు యిచ్చిందానికి. నీ నగలు పోకుండానే పోయినాయని మా ప్రాణాలు తీస్తున్నావు? నిజంగా పోయి వుంటే యివి నీవని చెప్పేవాడివి!" యస్సై కస్సుమన్నాడు.

" సార్ ! నా భార్య నగలు పోయిన మాట వాస్తవం సార్ ! ఓ నెక్లెసు - జత గాజులు - నాలుగు పట్టుచీరలు - ఇంకా పదివేల దాకా క్యాష్ పోయింది సార్! ఇవి చూస్తే వేరే వాళ్ళవి లాగా వున్నాయి. వీటిని నేనెలా తీసుకోను సార్ !" సుబ్బారావు దీనంగా చెప్పాడు.

" నువ్వొద్దులే గాని - నీ పెళ్ళాన్ని స్టేషనుకు తీసుకురా? అదన్నా గుర్తుపడుతుంది" కరుగ్గా అన్నాడు ఫణిభూషణం.

సుబ్బారావుకు పచ్చి వెలక్కాయ గొంతులో అడ్డుపడింది.

" సరేలేండి సార్ - మావేలేండి యివి" చెప్పాడు.

" అలారా దారికి - రేపు కోర్టులో సాక్ష్యం చెప్పాలి. ఇవి నీవే అని ఒప్పుకోవాలి- వాళ్ళే దొంగతనం చేశారని ఒప్పుకోవాలి..."

సుబ్బారావు మళ్ళీ సెల్ దగ్గరికి పోయి తొంగి చూశాడు, బక్క ప్రాణులు - అతి బీదవాళ్లు -గుర్తుపట్టాడు.

" సార్ వీళ్ళు సాయిబాబా దేవళం దగ్గర అడుక్కు తినేవాళ్ళు కదుసార్ ! పాపం వాళ్ళేం దొంగతనం చేస్తారు సార్!"

" అయితే మేం చేస్తామటయ్యా? ఎవరు ఎటువంటి వాళ్ళో మాకు తెలియదను కున్నావా? షటప్! వాళ్ళు ఒప్పుకున్నారు."

" పాపం ! అమాయకులు సార్ ! వాళ్లని ఎందుకిరికిస్తారు?"

" ఒరే ! కనకారావు - వీడెవడురా నాకే నీతులు చెబుతాడు - వాళ్ళే ' నీ యింట్లో దూరాం' అని ఒప్పుకుంటే, నువ్వెవడివయ్యా కాదనడానికి ? ఇన్నాళ్టికి ఈ కేసు క్లోజు చెయ్యవచ్చని నే సంతోషపడుతుంటే - నక్షత్రకుడిలా అడ్డుపడుతున్నావ్ ! ఒరే ! ముందు వీడ్ని బొక్కలో తోసెయ్యి- తరువాత ఆలోచిద్దాం-" యస్సై పోలీసులకు చెప్పాడు.

" అయ్య బాబోయ్ ! నా ఉద్యోగం ఊడుద్ది - నాకెందుకు సార్ ! మీరెవరు దొంగతనం చేశారని చెప్పమంటే వాళ్ళ పేరే చెబుతాను. ఆఖరికి నా బామ్మర్ది దొంగతనం చేశాడని చెప్పమన్నా చెబుతాను" లెంపలు వేసుకున్నాడు.

" ఇందాకేమైందయ్యా ఈ బుద్ధి?"

" బుద్ధి గడ్డితింది..." సుబ్బారావు పశ్చాత్తాప పడ్డాడు.

" సరే ! జేబులో పైసలు ఎంతున్నాయేంటి?" యస్సై అడిగాడు.


" ఓ యాభై రూపాయలున్నాయి సార్ - టీ తెప్పించమంటారా!"


" ఛీ ఛీ సిగ్గులేదు - నే తెప్పించలేనా టీ! దానికి నువ్వే కావాలా ! రేపు మా బాసు వస్తున్నాడు. వాడికి అన్ని అలవాట్లు వున్నాయి. ఏ లోటు లేకుండా చూసుకోవాలి.. ఎంత లేదన్నా ఓ అయిదు వేలు ఖర్చవుతుంది. ఓ పదివేలు సర్దు సాయంత్రంలోగా..." ఆర్డరు వేశాడు యస్సై.


" సార్ ! నేను బీదవాడ్ని సార్ ! నాదగ్గర అంతలేదు. సార్ ! రెండొందలు సర్దుతాను సార్ !" బిక్కమొహం పెట్టాడు.

" ఏం బే ! నఖరాలు చేస్తున్నావ్ ! ముష్టి యిస్తావా ముష్టి ! బ్యాంకులో పనిచేస్తూ లేదంటావ్ ! నాకేం ఊరికే యిస్తున్నావా? రేపు కోర్టులో ఆ నగలు నీకిప్పిస్తాగా!" ఉరిమాడు యస్సై.

" సార్ ! నాకా నగలు వద్దు - నే డబ్బు యివ్వడమూ వద్దు" సుబ్బారావు చెప్పాడు.


మంత్రిగారి ఆదేశం మేరకు వర్తకులు ధరలు తగ్గించారు! బియ్యం నిన్న రు 30-00లు, ఈరోజు రు 29-99లు


యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ!!


నన్ను, నీ స్కూటర్ మీద పార్కులో కృష్ణుడి దగ్గరకు, హోటల్లో గోపి దగ్గరకూ తీసికెళ్ళు! మళ్ళీ మా ఇంట్లో టించు చాలు!!
రాధా! నీకోసం ఏమైనా... చేస్తా!!

"అంతా నీ ఇష్టమేనా ? - ఒరే కనకరావు వీడిపైన కేసు బుక్ చెయ్యరా-"

" ఏమని సార్ !" కనకరావు అడిగాడు.

" వీడు నక్సలైట్ల మనిషి. మొన్నటి హత్యలకూ వీడికీ సంబంధం వుంది... రాసుకో - మొన్న కాల్పులకు - వీడికీ ... -"

సుబ్బారావు పూర్తిగా భయపడిపోయాడు.

" సార్ ! సార్ ! నేను అమాయకుడ్ని సార్ ! నేను అగ్గిపుల్లను కూడా కాల్చలేను సార్ - అటువంటిది తుపాకులు ఎలా కాలుస్తాను సార్ ! నేను గౌరవంగా బ్యాంకులో జాబ్ చేస్తూ బతుకుతున్నా సార్!" దీనంగా చెప్పాడు సుబ్బారావు.

" ఒరే ! నిన్న లాడ్జిలో దొరికిన గుంటను తీసుకురారా !" యస్సై ఆర్డరు వేశాడు.

కనకారావు ఓ యువతిని పట్టుకొచ్చాడు.

" ఒసే ! నిన్ను రేపు చేసింది వీడేనా?" అడిగాడు.

ఆమె భయపడ్తూ తలూపింది.

" కనకరావు ! రేపుకు ఎన్నేళ్లురా శిక్ష? అర్జెంటుగా దీన్ని - వీడ్ని డాక్టరు దగ్గరికి తీసుకుపోరా - కేసు బుక్ చేద్దాం-" యస్సై నవ్వాడు భీకరంగా.

" సార్ ! దయచూపండి - సాయంత్రంలోగా ఐదువేలు పట్టుకొస్తాను - అంతకుమించి నాకు చేతకాదు" కాళ్ళమీద పడ్డాడు సుబ్బారావు.

" సరే ఏడు ! పోలీసులంటే మరీ భయం లేకుండా పోతున్నది - మా తడాఖా ఏంటో చూపిస్తాం - జాగ్రత్త !" వార్నింగు యిచ్చాడు యస్సై.

ముచ్చెమటలు పడుతుంటే బయటకొచ్చాడు సుబ్బారావు. బ్యాంకుకు పోయి వాళ్ళ కాళ్ళు వీళ్ళ కాళ్ళు పట్టుకుని ఐదు వేలు పోగేసి పరుగెత్తుకుంటూ వచ్చి యస్సై కిచ్చి - దండం పెట్టాడు.

సుబ్బారావుకు జీవితం మీద విరక్తి పుట్టింది. సీత మీద కోపం వచ్చింది.

అసలేం జరిగిందంటే -

ఓ రోజు మధ్యాహ్నం సుబ్బారావింట్లో దొంగతనం జరిగింది. సీత స్కూలుకు పోయింది. సుబ్బారావు బ్యాంకుకు పోయాడు. దొంగలు తాళం రాక - గడియను రంపంతో కోసి లోపల జొరపడ్డారు. అన్ని గదులు - అన్ని బీరువాలు గాలించారు. విలువైన వస్తువులను మూటలు గట్టడం మొదలెట్టారు. ఆ టైంలో సీతకు ఆరోగ్యం బాగోలేక తన స్టూడెంటులను కొలీగును తీసుకుని యింటికి వచ్చింది.

ఆ గేటు చప్పుడుకు దొంగలు మేడపైకి పోయి - మేడమీద వాలిన చెట్టుమీంచి పక్కింట్లోకి దిగి పారిపోయారు. మేడ మెట్లు యింటిలోంచే వున్నాయి. కాబట్టి వీళ్ళు

తెరిచిన తలుపుల నుండి లోపలికి వస్తూ వుంటే వాళ్లు పైకి పారిపోయారు. సీత ఇద్దరు వీపులను మటుకు చూసింది.

తెరిచిన తలుపులు - కోయబడిన గడియ - వేసిన తాళం వేసినట్లే వుండటం చూసి ఆమె నివ్వెరపోయి నిశ్చేష్టురాలైంది.

ఆ షాకు నుండి తేరుకోవడానికి కొన్ని గంటలు పట్టింది.

ఈలోపు స్నేహితులు కొన్ని కార్యాలు నిర్వహించారు.

సుబ్బారావు ఇంటికొచ్చి చూసి గొల్లుమన్నాడు. ఆ వీధిలోని పెద్ద మనుషులు వచ్చి విచారించారు.

ఎంత పోయిందో అంచనా వేశారు.

ఒక నెక్లెసు - గాజులు -కొన్ని బట్టలు - కెమెరా పోయాయి కొంత క్యాష్ ఓ లక్షాయాభై వేలు నష్టం !

కొందరు పోలీసులకు కంప్లెయింటు యిమ్మన్నారు - సుబ్బారావు ముందు ఒప్పుకోలేదు. పోయినవేవో పోయాయి - మళ్ళీ నలుగురి నోట్లో నానడం ఎందుకనుకున్నాడు. పైగా పోయినవి వస్తాయన్న నమ్మకం అతనికి లేదు.

కాని సీత పట్టుపట్టింది " ఆ నెక్లెసు మా బామ్మది ... నాకదంటే ప్రాణం - దాని ఖరీదు ఎంతని కాదు - ఆమె లేదు కాని, ఆమె గుర్తు నాకు మిగిలింది. నా గొలుసు నాకు కావాలి" అని ఏడ్చింది. ఏదైనా అనుభవంతో గాని తత్త్వం బోధపడదని తెల్సుకుని చేసేది లేక కంప్లెయింటు యిచ్చాడు సుబ్బారావు.

అక్కడి నుండి అతనికి కష్టాలు మొదలయ్యాయి.

ఒకసారి క్యూ ఆర్‌టి వాళ్ళు వచ్చి చూశారు. ఆపైన యస్సై వచ్చాడు.

ఆ పైన బీరువాలోని చీరల్ని - వస్తువుల్ని - వెండి గ్లాసులు - కంచాల్ని పోలీసులు సీజ్ చేసి తీసుకుపోయారు.

కంప్లెయింటు రాయడానికి చేతులు తడపాల్సి వచ్చింది. ఆ తర్వాత అడపాదడపా వాళ్ళు పిల్చినప్పుడల్లా పోవాల్సి వచ్చింది. దీనికే బోల్డు సెలవులై పోయాయి. మా కేసు ఏమయిందని విచారించడానికి వెళ్లినప్పుడల్లా జేబులు ఖాళీ అయిపోయేవి.

రోడ్డుమీద కానిస్టేబుళ్ళు కనిపించినా డబ్బులు వసూలు చేసేవాళ్ళు.

అంతేగాక అప్పుడప్పుడు ఇల్లు పరిశీలించాలని పోలీసు బలగం వచ్చేవాళ్ళు. వారందరికి టిఫిన్లు - అప్పుడప్పుడు భోజనాలు ఏర్పాటు చేయాల్సి వచ్చేది.

ఈలోగా యస్సై మారిపోయాడు, అతను తిన్నంత తిని వెళ్ళిపోయాడు. మళ్ళీ "రెడ్డొచ్చె మొదలాడు" లాగా మళ్ళీ కొత్త యస్సై ఫణిభూషణంకు భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి

వచ్చింది. పైగా నోటిదురుసు – మానవ హక్కులకు భంగం కలిగించే ప్రవర్తన భరించాల్సి వచ్చేది.

ఇలా  ఒక సంవత్సరం దాటిపోయింది.

తీరిగ్గా కూర్చుని లెక్కలు వేసుకుంటే అసలు దొంగలకంటే దొరల ముసుగు వేసుకున్న వాళ్లే ఎక్కువ దోచుకున్నట్లు అర్థమయింది సుబ్బారావుకు. కేసు ఓడిపోయిన వాడు కోర్టులో ఏడిస్తే, గెలిచినవాడు ఇంట్లో ఏడుస్తాడని ఎందుకన్నారో అర్థమైంది.

మినిష్టర్లను పట్టుకుని రికమెండేషన్ చేయించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుండిపోయింది.

దానికి తోడు ఇంటికి బందోబస్తు చేయడానికి కొత్త గడియలు, గ్రిల్లుగేట్లు, ఆగ్రిల్లుకు మెష్షు వగైరా చిన్ని చిన్ని మార్పులకు వేలకు వేలు అయిపోయింది. సుబ్బారావు అవసరం చూసి రూపాయి పనికి పది రూపాయలు డిమాండు చేశారు.

ఇంట్లో కాదు దొంగలు పడింది – దేశంలో దొంగలు పడ్డారు అనుకున్నాడు.

ఒక్క కేసు కోసం ఎన్ని సెలవులు క్షవరం చేసుకోవాలో – ఎంత మానసిక క్షోభ అనుభవించాలో సీతకు కూడా అర్థం కాసాగింది. కేసు విత్‌డ్రా చేసుకుందామంటే కుదరదన్నారు పోలీసులు. పైవాళ్ళ నోటీసుకు పోయింది యిప్పుడేం చెయ్యలేమన్నారు. కావాలంటే అటువంటి నగలు – వస్తువులు తీసుకొచ్చి యివ్వండి – దొంగల నుండి రికవరీ చేశామని చెప్పి కేసు క్లోజు చేస్తామన్నారు. అయిన క్షవరం చాలక మళ్ళీ అదొక తిరుక్షవరం ఎందుకని కిమ్మనకుండా కూర్చున్నారు దంపతులు.

మరునాడు కోర్టుకు హాజరయ్యారు ఇద్దరూ.

జడ్జిగారి ఎదుట ఆ నగలు తమవే అని చెప్పారు.

సాయిబాబా గుడి దగ్గర అడుక్కునే వాళ్ళు కూడా తామే దొంగలమని ఒప్పుకున్నారు. అందులో కొంత వారి స్వార్థం ఉందిట....

ఉచితంగా రెండు పూటలా జైలులో భోజనం దొరుకుతుందని వాళ్ళు ఆశపడ్డారుట. చివరికి కేసు క్లోజు అయింది.

ఆ నగలు సుబ్బారావు, సీతలకు హ్యాండ్ ఓవర్ చేశారు. కొన్ని బట్టలు – వెండి వస్తువులు కూడా అప్పుడు పట్టుకు పోయినవిచ్చారు. కాని బయటకొచ్చింతర్వాత ఫణిభూషణం బేరం పెట్టాడు.

" కేసు సెటిల్ చేసినందుకు మాకు యివ్వాల్సింది యివ్వలేదు.."

" ఎంత సార్ !" భయపడుతూ అడిగాడు.

" ఓ యాభై వేలు – సరిపెట్టుకుంటా!" ఔదార్యం చూపించాడు.

" అమ్మో ! అంత లేదు సార్ - ఓ వెయ్యి ఇస్తాను" జేలగా అన్నాడు.

" వెయ్యి యిస్తావా - వేసెయ్యండిరా వీడ్ని " అని గర్జించాడు ఫణిభూషణం. టపటప అతని వీపు మీద లాఠీ దెబ్బలు తగిలాయి. రాజుగారు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కొదవా?

" సార్ నిజంగా నా దగ్గర డబ్బు లేదుసార్ -" ఏడ్చాడు సుబ్బారావు.

" సరే ! ఆ నగలు యిక్కడ పెట్టిపో -" యస్సై చెప్పాడు రాజీగా.

" మా బామ్మ నగలండి అవి - అమె గుర్తుగా వుంచుకుంటా-" సీత ఏడుపుగొంతుతో చెప్పింది. ఇంత కష్టపడి మళ్ళీ పోగొట్టుకోబుద్ధి కాలేదు.

" బామ్మ నగలా ! బామ్మే శాశ్వతం కాదు - నగల దేముందే ! మొగుడుంటే ఎన్నయినా చేయిస్తాడు - ఈ కేసు పెట్టి మమ్మల్ని నానా తిప్పలు పెట్టించాడు - ఇనెఫిషియంటు అని నా ప్రమోషన్ కూడా పోగొట్టాడు. మరి నేనెవరితో చెప్పుకోవాలి - నగలు కావాలో? మొగుడు కావాలో తేల్చుకో?" రౌద్రంగా అన్నాడు ఫణిభూషణం - లాఠీని చిత్ర విచిత్రంగా తిప్పుతూ. వస్తుందనుకున్న ప్రమోషన్ రాజకీయాలతో మిస్సు కావడంతో - అసలే కోతి - ఆపైన కల్లు తాగింది - ఆపై తేలు కుట్టింది. - చందాన ఈ మధ్య అందరి మీదా ఎగిరెగిరి పడుతున్నాడు పాపం!

" ఒసే ! నగలు నే చేయిస్తా లేవే ! లేకపోతే నేను మీ బామ్మను వెతుక్కుంటూ పోవాల్సి వస్తుంది" ఏడ్చాడు సుబ్బారావు, సీత తలూపింది.

వెంటనే సీత - సుబ్బారావులు ఆ నగలు అక్కడ విడిచేసి బయటపడ్డారు.


ఇప్పుడు వారిద్దరికి చాలా ఆనందంగా వుంది. ఇంక ఏ కేసు కోసమూ తిరగ నక్కరలేదు. భవిష్యత్తులో దొంగల గురించి భయపడాల్సిన అవసరం లేదు- వాళ్ళు పడ్డా ఇప్పుడు ఇంట్లో విలువైన వస్తువులేమీ లేవు గదా మరి. ఇప్పుడు చేసిన అప్పులు తీర్చుకోవడానికే వున్నవన్నీ అమ్మివేసినా చాలవు. అందుకే జీవితంలో మళ్ళీ కంప్లయింటు యివ్వకూడదని నిశ్చయించు కున్నారు.

" ఏవండీ ! మా బామ్మ నగలు పోతే పోయాయి కాని - నాకు చాలా అనుభవం వచ్చింది. లోకజ్ఞానం పెరిగింది" సీత నవ్వింది - చాలా కాలం తరువాత.

" మరి అనుభవంతోనే తత్త్వం బోధపడుతుంది. బతికుంటే బలుసాకు తిని బతకచ్చు. ఇంకెప్పుడూ పొరపాటు పన్లు చెయ్యను" సుబ్బారావు అన్నాడు.


పాపం ! ఎరక్కపోయి యిరుక్కుపోయాడు ! దేవుడి దయవలన చివరికి బయట పడగలిగాడు సుబ్బారావు.

- తేజ తెలుగు వీక్లీ మార్చి *-13-2009*


అమ్మాఁ! నేను మిమిక్రీ నేర్చుకున్నా!
ఏమేవ్! ఎక్కడుం చచ్చావే... ఇది నాన్న మాట!
చచ్చి నీకడుపున పుడతానే!.. కాసిని కాఫీ పొయ్యి!...
ఇది మామ్మ మాట!!
AVM



మా వారి గురక వల్ల.. చిన్న అదృష్టం!
మా ఇంట్లో పడాల్సిన దొంగలు--
మీ ఇంట్లో పడ్డారంట!!
AVM


గుర్..గుర్..
నాన్నా!.. నీ అల్లుడు గురక భరించలేక....
ఆయన్ని వదిలేశా!..
విడాకులు...!!
AVM



ఇలాంటి కొడుకుని ఇచ్చావేం ప్రభూ!?
మువ్వ.. నా హుండీలో వేసింది చెల్లని నాణేలు గదా!!
10/100
ఏవిఎమ్.


పనిపిల్ల చెయ్యిపట్టుకుండే.. తన్నులు తిన్న సుబ్బారావు గారు వున్నారా!?
ఏవిఎమ్.


సీతా..! టవల్ ఇవ్వూ!
అదిగో! మీ అత్త పిలుస్తోంది.. వెళ్ళి సేవచెయ్యి!!
అత్త కాదూ..! మా ఆయనే...! గొంతు అలా!!
AVM


నీకు పదవి కావాలంటే! వేరేవెళ్ళి
పార్టీ పెట్టు! నిన్ను
పిలిచి మరీ పెద్ద
పదవి ఇస్తారూ!
నీ పార్టీని
తమలో
కలిపేస్తారూ!
-AVM


హార్నీ! మువ్వా నర్సయ్యా! సొమ్ము వదిలి
పారిపో! దొంగ చిక్కలేదూ! సొమ్ము చిక్కిందీ
అని చెప్తాలే!!
AVM


ఇప్పుడు నామాట వినండీ! వచ్చే జన్మలో మీమాట
నేను వింటా..
సరేనా!!
AVM